అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 14 అక్టోబర్ 2023 పేజీలు : 04

టిడిపి నేత ఎంఎస్.రాజు సైకిల్ యాత్రను ప్రారంభించిన పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు

సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న దృశ్యాలు

అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి అధినేత మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేపథయంలో ప్రజాస్వామ్య పరిరక్షణకై టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్.రాజు అనంతపురం నుంచి అమరావతి వరకు చేపట్టిన సైకిల్ యాత్రను శుక్రవారం మాజీ మంత్రి పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులుతో కలిసిప్రారంభించారు. అనంతపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలోశింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి జిల్లా నాయకులు శ్రీధర్‌చౌదరి, ఆదినారాణ, రామలింగారెడ్డి, గాండ్ల విశాలాక్షి, రామ్మోహన్‌నాయుడు, లక్ష్మినరసింహ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈయాత్రను ప్రారంభించిన అనంతరం మాజీ మంత్రులు పరిటాల సునీత, కాలవశ్రీనివాసులు మాట్లాడుతూ.. అనంతపురం నుంచి అమరావతి వరకు సైకిల్ యాత్ర చేపట్టడం మంచి నిర్ణమని, రాజుకి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. మార్గమధ్యలో మరొక సారికలిసి ఆయనకు సంఘీభావం తెలుపుతామని చెప్పారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో ఉంచారని రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అన్నదే లేకుండాపోయిందని అన్నారు. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారని ఆయన క్షేమంగా బయటికి రావాలని ప్రతి గుండె ప్రార్థిస్తోందని అన్నారు. నిన్నటి నుంచి ఆయన ఆరోగ్యం సరిగా లేదని ఇలాంటి పరిస్థితుల్లో సరైన వైద్యం కూడా అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జైలులో వివిధ రకాల వ్యక్తులు ఉన్నారని వారి నుంచే ఆయన భద్రతలకు ముప్పు పొంచి ఉందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్‌రెడ్డి కచ్చితంగా బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ఫ్యాక్షన్ స్వభావాన్ని వీడి చంద్రబాబుకు సరైన వైద్యం అందించాలని పరిటాల సునీత డిమాండ్ చేశారు.

సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

- వచ్చే సోమవారం నుండి ప్రహరీగోడ పనులు మొదలు పెట్టాలి
- యూనివర్సిటీకి ప్రత్యేక సబ్ స్టేషన్ కోసం భూసేకరణ పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి, ఆర్డీఒ మధుసూదన్

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ చాంబర్‌లో బుక్కరాయసముద్రం మండలంలోని జంతలూరు గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జిల్లాలో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరుగుతోందని, యూనివర్సిటీలో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలన్నారు. ఇందు కోసం అవసరమైన సహాయ సహకారాలు ఎలాంటి ఆలస్యం చేయకుండా అందించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే సోమవారం నుండి ప్రహరీగోడ పనులు మొదలుపెట్టాలన్నారు. ఇప్పటికే ప్రహరీగోడ పనులు 50 శాతం వరకు పూర్తయి ఆగిపోగా మిగిలిన ప్రహరీగోడ నిర్మాణ పనులను వెంటనే త్వరగా చేపట్టాలన్నారు. యూనివర్సిటీకి విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న 33 కెవి సబ్‌స్టేషన్ కోసం భూసేకరణ చేపట్టా లన్నారు. ఏవైనా సమస్యలు వున్నా అధికారుల దృష్టికి తీసుకరావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతపురం – తాడిపత్రి హైవే నుండి యూవ ర్సిటీకి రెండు వరసల రహదారి నిర్మాణం చేపట్టేలా చూడాలన్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి పంపించిన ప్రతిపాదనలను ఫాల్‌అప్ చేయా లన్నారు. భవనాల నిర్మాణం కూడా సకాలంలో పూర్తి చేసేలా చూడాలన్నారు. నీటి సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలన్నా రు. వచ్చే మార్చి అకాడమిక్ ఏకడాదికి యూనివర్సిటీ తరగతులు మొదలు పెట్టేలా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమక్ష సమావేశంలో ఆర్డీఒ మధుసూదన్, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హనుమాన్ కెనడి, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ ; సిపిడబ్ల్యుడి ఇఇ శ్రీనివాస్, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాషా, హెచ్‌ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, ఏపిఎస్‌సిఆర్‌ఐసి ఇఇ ప్రభాకర్‌రెడ్డి, ఏపిఎస్‌సిఆర్‌ఐసి ఎఇ సుదర్శన్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఎఇ ఎన్.తిరుపతి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎడి వివేకానందస్వామి, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ పుణ్యవతి, తహశీల్దార్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

16వతేదీ నుండి నవంబర్ 20వతేదీ వరకు జరగనున్న ఫస్ట్‌లెవల్ చెకింగ్ - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఈ నెల 16వతేదీ నుండి నవంబర్ 20వతేదీ వరకు ఈవిఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకోసం పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఈవిఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్‌పై సన ్నద్ధత, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఒ గాయత్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫస్ట్ లెవల్ చెకింగ్‌లో ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎక్కడ చిన్న తప్పు జరగడానికి వీలు లేదన్నారు. నగరంలోని పాత ఆర్డీఒ కార్యాలయం వద్దనున్న ఈవిఎం గోడౌన్లలో నిర్వహించే ఫస్ట్ లెవల్ చెకింగ్ ప్రక్రియ కోసం అవసరమైన సిసి కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి ఆటంకం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, అవసరమైన లైట్లు ఏర్పాటు చేయాలన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూము ఏర్పాటు చేయాలి :

ఫస్ట్ లెవల్ చెకింగ్ ప్రకియ నేపథ్యంలో అనంతపురం కలెక్టరేట్‌లో క ంట్రోల్ రూం ఏర్పాటు చేయాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జిల్ా అధ్యక్షుల నుండి ఫోటోలతో ఆథరైజేషన్ లెటర్ తీసుకరావాలని వారికి మాత్రమే ఫస్ట్ లెవల్ చెకింగ్‌కి ప్రవేశం వుంటుందని ఈ విషయం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు తెలియచేయాలన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఆర్డీఒలు మధుసూదన్, రవీంద్ర, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ డిప్యూటి కలెక్టర్ సుధారాణి, డిప్యూటి కలెక్టర్లు శ్రీనివాసులు, ఆనంద్, ఈఆర్ఒ వెంకటేశ్వర్లు, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, ఆన్‌సెట్ సిఇఒ కేశవనాయుడు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ రమణారెడ్డి, డిసిఒ ప్రభాకర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ జాకీర్‌హుస్సేన్, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, కలెక్టరేట్ ఎఒ శ్రీధర్, కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ పుణ్యవతి, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ఏయిర్‌పోర్టు వద్ద పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి, సిఎం పర్యటన పరిశీలకులు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:

జగనన ్న చేదోడు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 19వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆయా శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం స్పందన సమావేశ మందిరం నందు ముఖ్యమంత్రి పర్యాటన విజయవంతం సేందుకు సమీక్షి నిర్వహించి పలు సూచనలు చేశారు. పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్సీ మరియు ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్ తలశీల రఘురాం, ప్రభుత్వ సలహదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ కార్తీక్, ఎఎస్‌పి విష్ణు, డిఆర్ఓ కొండయ్య తదితరులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంకు ముందు శ్రీసత్యసాయి వినానాశ్రయం ప్రాంతాన్ని పరిశీలించి స్థానిక ప్రైవేట్ క్రికెట్ మైదానం నందు పార్కింగ్ సదుపాయం కల్పించేందుకై పరిశీలించారు. ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఆర్‌అండ్‌బి, ట్రాన్స్‌కో, రవాణ, ఆటోటిసి, డిఎస్ఓ అన్ని సంక్షేమశాఖల అధికారులు తగు చర్యలు చేపట్టి కార్యక్రమంను విజయవంతం చేయుటకు కృషి చేయాలని, పథకం లబ్ధిదారులతో పాటు, ప్రజలు కూడా స్వచ్ఛంధంగా పాల్గొనేలా ప్రత్యేక దృష్టి సారించాలని, బాధ్యతాయుతంగా పనులు పూర్తీ చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సమన్వయకర్త తలశీల రఘురాం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు హాజరయ్యే ప్రజలు, లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. కాగా, ఇంకా ముఖ్యమంత్రి ఏ నియోజకవర్గంలో పర్యటిస్తారన్న విషయం ఇంకా ఒక కొలిక్కి రాకపోవడంతో త్వరలోనే అధికారికంగా తెలియజేడం జరుగుతుందని కలెక్టర్ మరొ ప్రకటనలో తెలియజేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి పర్యటన తమ నియోజకవర్గం అంటే తమ నియోజకవర్గంలో జరగాలని ఎమ్మెల్యేలంతా కోరుకుటుండడంతోనే ఇంకా సందిగ్ధ పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తున్నది.

చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్‌దే బాధ్యత

- తప్పుడు కేసులు, సాక్షాలతో చంద్రబాబును అకారణంగా అరెస్టు చేశారు
- బాబు ఆరోగ్య వాస్తవలు తెలియనీయకుండా జగన్ కపటనాటకాలు
- ఆరోగ్య పరిస్థితులపై జైలు సూపరింటెండెంట్ ఎలా హెల్త్ బులిటెన్ విడుదల చేస్తారు
- వెనువెంటనే చంద్రబాబును ఆసుపత్రికి తరలించాలి
- మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేస్తున్న కందికుంట టిడిపి శ్రేణులు

కదిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకి ఏదైనా జరిగితే సీఎం జగన్‌దే బాధ్యత అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హెచ్చరించారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తిస్తున్న తీరుకు నిరసనగా శుక్రవారం పట్టణంలో జాతీయ రహదారిపై కందికుంట వెంకట ప్రసాద్, టీడీపీ శ్రేణులు బైటా యించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమ కేసుల్లో అరెస్టుచేసి 34 రోజులు క్రమంలో రాజమండ్రి సెంట్రల్ జైలులో ఏరకమైన వసతులు లేని ప్రాంతంలో ఈ రాష్ట్రాన్ని 14 సంవత్సరాలు పరిపాలించిన వ్యక్తి మిగతా సమయం ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా ఎటువంటి అవినీతి అక్రమాలకు పాల్పడనటువంటి అవినీతి చూపుతూ అక్రమంగా అరెస్టు చేసి ఆయన వయస్సు రీత్యా ఆరోగ్యసమస్యలు ఉన్నప్పటికీ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. చంద్రబాబుకు స్కిన్ ప్రాబ్లంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్కువ ఉష్ణోగ్రతతో ఆయన ఉండాల్సి ఉండగా జగన్ కపట నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లు కాకుండా జైలు సూపరింటెండెంట్ ఎలా హెల్త్ బులిటెన్ విడుదల చేస్తారని ప్రశ్నించారు. ఆయన పడుతున్న కష్టాలను ఈ ప్రభుత్వం కళ్లు ఉండి చూడలేని కాంబోతు ప్రభుత్వానికి తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో టిడిపి శ్రేణులు, ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసిస్తున్న పరిస్థితులు కళ్లు తెరిచి చూడాలని హితవు పలికారు. కక్షసాధింపు చర్యల్లో భాగంగా చంద్రబాబు ఆరోగ్యాన్ని కూడా ప్రజల్లోకి వస్తే అలజడి, ఉద్యమం, వ్యతిరేకత మొదలవుతుందని ఆలోచన పెట్టుకుని ఆయన ఆరోగ్య వాస్తవ పరిస్థితులను ప్రజానీకానికి తెలియనీయకుండా సైకో జగన్‌మోహన్‌రెడ్డి కపట నాటకం ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఇన్ని రకాల కుట్రలు చేస్తున్న జగన్, చంద్రబాబు జీవితం ప్రాణం కూడా ఇబ్బందుల్లో పెడతారని మా అందరికీ కూడా అనుమానకరంగా ఉందని తెలిపారు. ఆయనను వెంటనే ఆరోగ్యం బాగుపడే వరకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పెట్టి ఆయనను చూసుకోవాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేస్తున్నానన్నారు. అంత వరకు ప్రజానీకంతో కలిసి రోడ్లపైకి వచ్చి నిలదీస్తామన్నారు. ఇప్పటికైనా జగన్ కళ్లు తెరిచి, మీరు చేసే కార్యక్రమాలు ప్రజా స్వామ్యంలో పద్ధతిగా లేవని హెచ్చరిస్తున్నామన్నారు. అంతేకాదు, ప్రతిపక్ష నాయకుడిపట్ల మీరు చూపుతున్న తీరు ఏ ఒక్క పార్టీ కూడా ఆమోదించదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వెనువెంటనే చంద్రబాబును ఆసుపత్రికి తరలించాలని డిమాండ్ చేశారు.

పేద ప్రజలకు శ్రీరామరక్ష జగనన్న ఆరోగ్య సురక్ష పథకం

- జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నన్ని రోజులూ ప్రజలకు కష్టాల కన్నీళ్లు లేకుండాచూస్తారు - పిల్లలను బడికి పంపాలని అమ్మలను బతిమిలాడుతున్న ముఖ్యమంత్రి దేశంలో జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరినే చూస్తున్నాం - అందరికీ సాయం చేయాలనే పెద్ద గుణం ఉన్నటువంటి వ్యక్తి మనముఖ్యమంత్రి జగనన్న -పెద్ద మనస్సుతో మళ్లీ ఆయనను ఆశీర్వదించండి - చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్రంలోని పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంఎల్ఎ ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే ప్రకాస్‌రెడ్డి వైఎస్ఆర్‌సిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగాప్రజల కోసం ఎన్ఎస్‌గేట్ డాక్టర్ ఉదయ్, ప్రభుత్వ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న ఈ వైద్య శిభిరాన్ని వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లను మందుల పంపిణీ కౌంటర్లను అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ అదే విధంగా కంటి వైద్య శిభిరాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి, ఉన్నన్ని రోజులు ప్రజలకు కష్టాలు కన్నీళ్లు రాకుండా చూస్తాడని అన్నారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మండల వైద్యాధికారులతోపాటు ప్రత్యేక వైద్య మిగతా 4 లో

ఈ నెల 16 నుండి ఈవిఎంల ప్రథమస్థాయి పరీక్షలు - జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16వ తేది నుండి 20 రోజుల పాటు ఈవిఎంల ప్రథమ స్థాయి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీకాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో ఈ విషయమై సంయక్త కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్యలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు, పంచాయతీకార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లకు ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఈ నెల 16 నుండి ఈవిఎం ఫస్ట్‌లెవల్ చెక్ కార్యక్రమానికి విధులు కేటాయించి గుర్తింపుకార్డులు మంజూరు చేయాలని డిఆర్ఓకు సూచించారు. 20 రోజు పాటు ప్రతి రోజూ ఉదయం 09 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు 24 టెబుళ్ళను ఏర్పాటు చేసి ఆయా టేబుల్‌లలో డిటి, పంచాయతీ కార్యదర్శి కంప్యూర్ ఆపరేటర్ ఉండాలన్నారు. బెల్ కంపెనీ నుండి 12 మంది ఇంజనీర్లు వస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు ధర్మవరం తిప్పేనాయక్, పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి రాఘవేంద్ర, తహశీల్దార్లు ధర్మవరం యోగేశ్వరీ దేవి, మడకశిర మురాసవల్లి, పుట్టపర్తి నవీన్‌కుమార్, సోమందేపల్లి సురేష్‌కుమార్, కదిరి ఇన్‌చార్జ్ తహశీల్దార్ సునీత, హిందూపురం తహశీల్దార్ స్వర్ణలత, డిప్యూటీ తహశీల్దార్లు నరసింహులు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన అధికారులు

'బాబుతో నేను సైతం'కు ప్రజల నుండి విశేషస్పందన -మాజీమంత్రి పల్లె

కొత్తచెరువు, అక్టోబర్ 13, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన బాబుతో నేను సైతం కార్యక్రమానికి ప్రజల నుండి విశేషస్పందన లభిస్తున్నట్లు మాజీమంత్రి పల్లెరఘునాథ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కొత్తచెరువు మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామంలో స్థానిక తెలుగుదేశం పార్టీనాయకులతో కలసి ఇంటింటికి తిరుగుతూ బాబుతో నేనుసైతం కరపత్రాలు పంపిణీచేశారు. ఈసందర్భంగా వైకాపా వైఫల్యాలను, దౌర్జన్యాలను ప్రజలకువివరిస్తూ చంద్రబాబు అక్రమ అరెస్ట్, పెట్టిన అక్రమకేసులగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనవెంట పెద్దఎత్తున తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీమంత్రి పల్లెను సత్కరిస్తున్న తెదేపా నాయకులు దృశ్యం

చంద్రబాబుకు ప్రత్యేక చికిత్సలు అందించాలి

- మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టీడీపీ నేతలు

నియోజకవర్గంలోని కుందుర్పి మండల కేంద్రంలో జామియా మసీదులో మాజీ కోఆప్షన్ నెంబర్ తామీర్ బాషా ఆధ్వర్యంలో రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న టిడిపి అధినేత చంద్రబబునాయుడు ఆరోగ్యం క్షీణించడంతో ఆయనకు ఎలాంటి ఆపదగాని అనారోగ్యం కానీ కలగకుండా త్వరగా నిరోధషిగా మచ్చలేని వ్యక్తిగా బయటికి రావాలని ముస్లిం పెద్దలతో పాటు ఉన్నం నాయకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హణుమంతరాయ చౌదరి మాట్లాడుతూ.. నెల రోజులుగా రాజమహేంద్రవరం జైల్లో ఉన్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం క్షీణించింది. ఇప్పటికే 5 కిలోలు తగ్గారు ఇంకో 2 కిలోలు తగ్గితే అది కిడ్నీలకు ప్రమాదకరం. మరోవైస్ స్కిన్ అలర్జీ భాధిస్తోంది. ఆయనకు ప్రత్యేక చికిత్సలు అందించాలి. ఈ కార్యక్రమంలో గఫూర్‌సాబ్, అల్లాబకాష్, షాహుల్, సికిందర్, జిలాన్, అనిఫ్, దాదు, అసల్మ్, నురుల్లా, మాబు, శ్యామీర్, మూనిర్, అన్వర్, జీలాన్, యాసిన్ బాషా, మక్తియార్, నబిరసూల్, మా బాషా, అలీ, ఇమ, తదితరులు పాల్గొన్నారు.

హాకీ క్రీడాకారులకు హాకీ కిట్ల పంపిణీ

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

హాకీ కిట్లను అందజేస్తున్న దృశ్యం

హాకీ క్రీడాకారులకు ఆర్డిటి సంస్థ వారు దాదాపు 35వేల రూపాయలు సంబంధించిన హాకీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ వెకంటేష , కళ్యాణదుర్గం టౌన్ సిఐ తేజమూర్తి హాజరయ్యారు. హాకీ అనంతపురం డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ అక్రమ్‌భాషా, కళ్యాణదుర్గం హాకీ క్లబ్ సెక్రెటరీ రఘు, కర్ణం చిక్కప్ప స్కూల్ పీడీలు అయినటువంటి రమేష్, కుళ్లాయప్ప, డిస్టిక్ స్పోర్ట్ అథారిటీ నుంచి మద్దిలేటి, రమేష్, హాకీ కళ్యాణదుర్గం వెల్విషర్ రాజు, హాకీ సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టౌన్‌సిఐ వెంకటేష్ మాట్లాడారు.. అందరికీ అభినందించారు.

గుండ్లపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

బెలుగుప్ప, అక్టోబర్ 13 ప్రభాతవార్త

వైద్య సేవలు చేస్తున్న నర్సు

మండల పరిధిలో గుండ్లపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచు పురుషోత్తం, వైస్ ఎంపిపి రేఖమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక డాక్టర్లు రాజేష్, నవ్య వచ్చిన రోగులకు వైద్యసేవలు అందించి వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. వారికి ఏమైనా ఆరోగ్య రకమైన సమస్యలు ఉంటే అనంతపురం పెద్దాసుపత్రికి తరలిస్తామని తెలిపారు. అందులో భాగంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.. గుండ్లపల్లి చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన రోగులకు సేవలు చేస్తూ వారికి సలహాలు, సూచనలు అందిస్తూ, ఈ క్యాంపు 45 రోజుల వరకు ఉంటుందని తెలిపారు. మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు అధిక నిధులు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లోకేష్, కార్తిక్‌రెడ్డి, వెంకటరమణ, వసంత, సరోజమ్మ, నారమ్మ, లక్ష్మినారాయణ, జాఫర్, సర్పంచు మారుతిరెడ్డి, నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, నర్సులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు విజయదశమి వేడుకలు

బెలుగుప్ప, అక్టోబర్ 13 ప్రభాతవార్త

దుర్గాదేవి వేషధారణలో బాలికలు

మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ పాఠశాలలో ముందస్తు విజయదశమి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల విద్యాధికారి మల్లారెడ్డి, కరస్పాండెంట్ మారన్న ఆధ్వర్యంలో దుర్గాదేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దుర్గాదేవి నవరాత్రుల వేషధారణలతో బాలికలు నృత్యం చేస్తూ వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులు ఆ నృత్యాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. అందులో భాగంగా విజయదశమి పండుగ చెడుపై విజయం వరించిందని మండల విద్యాధికారి మల్లారెడ్డి తెలిపారు. అందులో భాగంగా విజయదశమి పండుగ గురించి మైసాసురుడు అనే రాక్షసుడు ప్రజలను, దేవుళ్లను హింసిస్తుండగా త్రిమూర్తుల దగ్గర సమస్యను చెప్పుకుంటే అప్పుడు ఆది పరాశక్తిగా, దుర్గాదేవిగా జన్మించి 9 రోజులు మహిసాసురినితో యుద్ధం చేసి 10వ రోజు యుద్ధంలో గెలిచినందుకు విజయదశమి పండుగ చేసుకుంటున్నారని బాల బాలికలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం శైలజా, సంధ్య, మమత, ఎరిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య రక్షణ జగనన్న భాధ్యత

-ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

బ్రహ్మాన ముద్రం అక్టోబర్ 13 ప్రభాతవార్త, : మండలంలోని పిల్లలపల్లి గ్రామ పంచాయితీలో శుక్రవారం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి సర్పంచ్ గోవిందప్ప అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం మన ప్రియతమనేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భాధ్యతగా తీసుకొని ప్రజల ఆరోగ్యంను క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి తగిన వైధ్యం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమంలో ప్రజలకు వైధ్యం అందించామని అన్నారు.అనంతరం ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఐసిడియస్ సూపర్‌వైజర్ కాసీంభి మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్య రిత్యా కార్యక్రమాలలో ఆరోగ్య పరిక్షలు చేయించుకొని తగిన మందులు తీసుకోవాలని అన్నారు,ప్రతిఒక్కరూ తమతమ పిల్లలకు బాల్యవివాహాలు చేయకుండా పిల్లలు ఆలోచించే వయస్సు వచ్చినప్పుడు వారికి వివాహం చేస్తే వారిజీవితాలు సుఖంగా వుంటాయని అన్నారు.అనంతరం కన్వినర్ బసవరాజు మాట్లాడుతూ ప్రజల మనిషిగా ప్రజల ఆరోగ్యం తన భాధ్యతగా తీసుకొని ఇంటింటికి వైధ్యబృంధంను పంపి క్షేత్రస్థాయిలో ప్రజలకు వైధ్యం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష అన్నారు.అనంతరం అగన్‌వాడి సిబ్బంది గర్భవతులకు తీసుకోవాల్సిన పౌష్టికాహార స్టాల్‌లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్తఫ్,వైస్ ఎంపిపి వెంకటేష్‌నాయక్,వీరశైవ లింగాయత్ రాష్ట్ర డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి,జిల్లా వైసీపి ప్రచార కార్యదర్శి అశోక్‌రెడ్డి,పాలబండ్ల చంద్రశేకర్, పంఛాయితీ కార్యదర్శి కవిత సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సామాజిక తనిఖీల ప్రజావేదిక

ప్రజావేదికలో వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

డి.హిరేహాళ్ అక్టోబర్ 13 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీ గ్రామీణ ఉపాధి హామీపథకంలో జరిగిన ఉపాధి, పరికరాలు తదితర అంశాలపై గత వారం రోజులుగా నిర్వహించిన సామాజిక తనిఖీలపై ప్రజావేదిక సజావుగా జరిగింది. శుక్రవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన ప్రజావేదికలో పనుల పరిశీనల నిధుల ఖర్చును తనిఖీ అధికారులు తేల్చారు. ఉపాధి హామీ పథకంలో 2022 నుండి 2023 ఆర్థిక సంవత్సరం వరకు జరిగిన పనులను సామాజిక తనిఖీల ఎస్ఆర్పీ వెంకటేశులు బృందం గత వారం రోజులుగా జరిగిన పనులు నిధుల ఖర్చును క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ఆ తనిఖీలపై అసిస్టెంట్ పీడీ సుధాకర్‌రెడ్డి, అసిస్టెంట్ డిఓ పర్వేష్ ల అధికార బృందం ఉపాధి పనులపై పంచాయతీల వారిగా వివరాలను సేకరించారు. ఉపాధి హామీ పథకం నిధులు పీఆర్, ఎస్ఎస్ఎ, ఎహెచ్, ఈజిఎస్ ద్వారా 365 పనులకు కూలీలకు, సామాగ్రికి రూ. 63931371 లు వెచ్చించారు. ఆ నిధులకు సంబందించి క్షేత్రస్థాయిలో నిర్వహించిన తనిఖీలో రూ. 41,848 లకు సంబందించి లెక్కలు సక్రమంగా లేవని క్షేత్ర సహాయకులు అపరాద రుసుం కింద ఈ సొమ్ము తిరిగి చెల్లించాలని అధికారులు ఆదేసించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రథినిదులు ఎంపీపీ సలహాదారులు వన్నూరుస్వామి, సర్పంచి మల్లికార్జున, వైకాపా నాయకుడు సింగాడి మంజునాథ, సామాజిక తనిఖీల బృందం, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యాంధ్రప్రదేశ్

సమావేశముద్దేశించి మాట్లాడుతున్న వైస్ ఎంపిపి

శెట్టూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అత్యాధునిక పరికరాలతో నిపుణులైన వైద్య సిబ్బందితో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని స్థానిక ప్రజా ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం అంటే ప్రజలకు సేవ చేయడం అనేది కేవలం నినాదం మాత్రమే కాదని, అది ప్రభుత్వ విధానమన్నారు. శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామంలో, సర్పంచు పూజారి చిట్టెమ్మ అధ్యక్షత వహించి నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో స్థానిక నాయకులు పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్‌ను పరిశీలించారు. అలాగే స్టాలలోని వైద్యులతో, సిబ్బందితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సభను ఉద్దేశించి స్థానిక నాయకులు మాట్లాడుతూ.. పల్లెలు గ్రామాల్లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు స్పెషలిస్టు డాక్టర్లు వచ్చి వైద్యం అందించడం గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ శివన్న, వైస్ ఎంపిపి ముత్యాలు జెసిఎస్ కన్వీనర్ పెరుగు తిమ్మరాజు, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ స్థానిక సచివాలయ అంగన్‌వాడీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ విరుపాక్షి నాయకులు గజ్జి వన్నూరుస్వామి, సింగరే ఉన్నూరు స్వామి, శ్రీరాములు, ఆంజినేయులు, వెంకటరమణ, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో పాటు చిన్న పిల్లల వైద్య నిపుణులు, ఇతర వ్యాధులకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

దుర్గ కొండ సమీపంలో కలకలం రేపుతున్న చిరుత సంచారం

కంబదూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త:



చిరుత దృశ్యం

మండల కేంద్రంలోని దుర్గ కొండ సమీపంలో ఉన్న ఒక కొండపై శుక్రవారం చిరుత పులి సంచారం కలకలం రేపింది.పోలా ల్లోకి వేళ్లె రైతులు చిరుతను చూసి బ్రయాందోళనకు గురవుతున్నారు, రాత్రి సమయాల్లో పోలాల్లోకి వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోని వెళ్లున్నట్లు రైతులు మీడియా ఎదుట వాపోయారు.గతంలో జరిగిన చిరుత పులుల దాడుల వల్ల చాల నష్టపోయామని పశువుల కాపరులు బధను వ్యక్తం చేశారు,అటవీ శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలి తీసుకోవాలని వారు కోరారు.కర్ణాటక సరిహద్దు ప్రాంతం సమీపాన ఉండడంతో చిరుత పులుల రాక పోకలు అధికంగా ఉన్నట్లు తెలుస్లుంది.

జెల్లిపల్లిలో సంచార పశు వైద్య చికిత్స అందించిన పశు వైద్యులు

కంబదూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త:

చికిత్స అందిస్తున్న దృశ్యం

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మూగ జీవాల ఆరోగ్యన్ని దృష్టిలో పెట్టుకోని ప్రవేశ పెట్టిన వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య అంబులేన్సు సేవలపై పాడి పశువులు కలిగిన రైతులు హర్షం వ్వక్తంచేస్తున్నారు.కంబదూరు మండలం జెల్లిపల్లి గ్రామానికి చెందిన పాడి పశువులు కలిగిన అజయ్ అనే రైతు 1962 టోల్‌ఫ్రీ నెంబర్‌కు అందించిన పిర్యాదుమేరకు రైతుకు సంబంధించిన అవుకు చికిత్స అందిచి నట్లు ఏడి నాగేశ్వరరెడ్డి మీడియాకు తెలిపారు. రైతు మాట్లాడుతూ పశు అంబులేన్స్ సేవలపై హర్షం వ్వక్తం చేశారు.

ఈ నెల 17న పంచాయతీ షాపులు వేలం

కంబదూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త:

మండలం కంబదూరు గ్రామ పంచాయతీ వారి అమోదంతో 17వ తేది మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు కంబదూరు సర్పంచ్ అధ్యక్షతన,విస్తరణాధికారి,గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి,వార్డు మెంబర్లు మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్ దగ్గర ఉన్న 4 షాపులకు మరియు పంచాయతీ ఆఫీసు దగ్గర ఉన్న 10 షాపులకు వారపు సంత మార్కెట్‌కు పంచాయతీ కార్యాలయం వద్ద వేలము పాట నిర్వహించబడునని పంచాయతీ సెక్రటరీ రాఘవేంద్ర మీడియాకు తెలిపారు.కావున వేలం పాటలో పాల్గొన దలచిన వారు పంచాయితీ ఆధికారులు నిర్ణయించిన తేదికి పంచాయితీ కార్యాలయంలో హాజరు కావాలని కోరారు.

ఎస్‌పిని కలిసిన మధుమతి

హిందూపురం టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఎస్‌పికి పుష్పగుచ్చం అందచేస్తున్న మధుమతి

హిందూపురం మాజీ సమన్వయకర్త వైసిపి సీనియర్ నాయకులు దివంగత చౌలూరు రామకృష్ణారెడ్డి సోదరి మధుమతి శుక్రవారం సత్యసాయి జిల్లా ఎస్‌పి మాధవరెడ్డిని పుట్టపర్తిలోని ఎస్‌పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత ఏడాది చౌలూరు రామకృష్ణారెడ్డి దారుణహత్యకు గురైన ఘటనపై కేసు ప్రస్తుత పరిస్థితులు కేసుకు సంబంధించి పలు విషయాలపై ఆమె ఎస్‌పితో చర్చి ంచారు. ఎస్‌పి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

అనారోగ్యంతో బిజెపి నాయకురాలు మృతి

హిందూపురం టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

శకుంతలమ్మ (ఫైల్‌ఫోటో)

భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు శకుంతలమ్మ (52) శుక్రవారం అనారోగ్యంతో హృతి చెందారు. గత కొన్ని రోజులుగా శకుంతలమ్మకు నిమోనియా వ్యాధి సోకడంతో బెంగుళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో గురువారం బెంగుళూరు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి నివాసానికి వచ్చింది. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన మరుసటి రోజు ఆమె కన్నుమూశారు. ఈ సందర్భంగా పట్టణంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు శకుంతలమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా శకుంతలమ్మ కళ్లను కుటుంబసభ్యులు నారాయణ నేత్రాలయానికి దానం చేశారు. శకుంతలమ్మ కుమారుడు నవీన్ భజరంగ్‌దళ్ హిందూపురం అధ్యక్షునిగా వున్నారు.

గాయపడిన విద్యార్థిని మృతి

- మరొకరి పరిస్థితి విషమం

హిందూపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

శ్రీఆద్య (ఫైల్‌ఫోటో)

పట్టణంలోని పట్టుగూళ్ల మార్కెట్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రీనివాస్ దంపతుల కుమార్తె శ్రీఆధ్య (8) మెరుగైన చికిత్స కోసం బెంగుళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. పట్టణంలోని పాండురంగనగర్‌కు చెందిన కట్టా చైత్ర, శ్రీఆధ్యలు ఇద్దరు గురువారం రాత్రి పట్టుగూళ్ల మార్కెట్ సమీపంలో వున్న ఎగ్జిబిషన్ తిలకించి ఇంటికి వెళుతుండగా బైపాస్‌రోడ్డులో మోటర్‌సైకిల్ లారీని ఓవర్‌టేక్ చేయబోయి వేగంగా వచ్చి ఢీ కొనడంతో చిన్నారిపై మోటర్‌సైకిల్ దూసుకెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను హిందూపురం ప్రభుతాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగుళూరుకు తరలిస్తుండగా శ్రీఆధ్య మార్గమధ్యంలో మృతి చెందింది. గాయపడినచైత్ర బెంగుళూరులోని ఓప్రైవేటుఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి కూడా విషమంగా వున్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన శ్రీఆధ్య ఎల్ఆర్‌జి పాఠశాలలో 3వ తరగతి చదువుతోంది.

అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

చిలమత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు సమీపంలో నకిలీ బంగారం రవాణా చేస్తున్నారన్న అనుమానంతో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని చిలమత్తూరు పోలీసుస్టేషన్‌కు తరలించి వివిధ కోణాల్లో పోలీసులు విచారిస్తున్నారు. వీరి వద్ద నుండి దాదాపు 3.50 కిలోల బంగారం (నకీలిదా నిజమైనదా తెలియదు) స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న వారు బెంగుళూరు వైపు నుండి అనంతపురం వైపు వెళుతున్న బస్సులో పట్టుబడినట్లు తెలుస్తోంది. వివరాల కోసం ఎస్‌ఐని సంప్రదించగా విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలియచేస్తామన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు నూతిమడుగు విద్యార్థులు ఎంపిక

- వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో నూతిమడుగు విద్యార్థులకు గోల్డ్‌మెడల్

కంబదూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

అనంతపురం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు జరిగిన సాఫ్ట్ బాల్,బేస్ బాల్ అండర్-17 బాల బాలికల పోటీల్లో నూతి మడుగు విద్యార్థిని, విద్యార్థులు రాధికా, సృజన, హేమచంద్ర, హరిత ప్రత్యేక ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి చిట్రా ఒబులేసు తెలిపారు.అలాగే అనంతపురం ఆశోక్ ఇండోర్ స్టేడియం నందు జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో నూతిమడుగు హైస్కూల్ విద్యార్థులు అమర్, అవినాష్,పూజ,ప్రవశి,స్రవంతి పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా పాల్గొని పాఠశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

విపత్తులసమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలగాలి

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:

సమావేశంలో మాట్లాడుతున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు

విపత్తుల సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెలుగుతూ సహాయ సహకారాలు అందించాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీసత్యసాయి జిల్లా శాఖ వైస్ ఛైర్మన్ పోలాప్రభాకర్, జిల్లా కార్యదర్శి జి.వి.విశ్వనాథ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం ధర్మవరంలోని సాయికృప డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపాల్ మల్లికార్జున అధ్యక్షతన ప్రపంచ విపత్తుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఈ యేడాది "స్థిరమైన భవిష్యత్తు కోసం అసమానతలపై పోరాడాలి" అన్న నినాదంతో ముందుకెళుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతత మొక్కలు నాటి సంరక్షించాలని, వర్షపునీటిని వృధాగా పోకుండా ఆపాలని తెలియజేశారు. శారీరకంగా, మానసికంగా సమస్యల కారణంగా చాలా మంది విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోతున్నారని, ఉచిత సేవలు అందుకోవడంలో పేద ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఆధునిక సాంకేతిక వినియోగంతో విపత్తు రాకను పసిగట్టి ముందస్తు హెచ్చరికలతో ప్రజలను కాపాడుకోవాలనే వ్యవస్థలను బలోపేతం చేసుకోవడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పోతులకుంటలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ మమత,

కొత్తచెరువు, అక్టోబర్ 13, ప్రభాతవార్త

కంటి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న ఆప్తాలమిక్ అధికారి బషీర్ అహ్మద్

మండల పరిధి లోని పోతులకుంట గ్రామం లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికార శివరంగ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలు ప్రభుత్వ అంది స్తున్న ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ వైద్యశిబిరంకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ప్రత్యేకంగా విచ్చేసిన గైనకాలజిస్టులు మహిళలకు ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు అందించారు. అలాగే ఆప్తమాలిక అధికారి బషీద్ అమ్మద్ 253 మందికి కంటి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బారాన్‌సాహెబ్, డిప్యూటీ తహశీల్దార్ స్వాతి, గ్రామ సర్పంచ్ మమత, ఎంపిటిసి క్రిష్ణారెడ్డి, వైద్య సిబ్బంది డాక్టర్ సునీల్, డాక్టర్ అశ్వర్థ, సిహెచ్ఓ గౌరీదేవి, రామలక్ష్మమ్మ, ఎంఎల్‌హెచ్‌పి (సిహెచ్ఓ) సల్మా, రుక్సాన, శైలజ, ఎఎన్ఎంలు ఈశ్వరమ్మ, ప్రమీల, శకుంతలమ్మ, విజయలక్ష్మి, ఆశావర్కర్లు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టపాకాయల విక్రయలైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకోండి

పుట్టపర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

నవంబర్ 12వ తేదిన జరిగే దీపావళి పర్వదిన వేడుకల సందర్భంగా జిల్లాలో టపాకాయల విక్రయానికి లైసెన్స్‌లు పొందగోరే వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు దారుడు ఫారం ఎఇ-5 www.pesa.gov.in వెబ్‌సైట్ నందు లభ్యమౌతుందని, దరఖాస్తుతో పాటు ఏదేని నివాస ధృవపత్రము, 5 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, రూ.500ల చలాన, https://cfms.ap.gov.in వెబ్ సైట్‌లో Services - 6134 (Receipts from GOI for admn of Explosives Act) - Head of Accounts 0070601010001000000VN District:Sri Sathya Sai District Treasury/PAO:DTAO -Puttaparthy DDO Code: 82012302001 0/0 District Collector, Puttaparthy ఖాతాలకు జమ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పూరింపబడిన దరఖాస్తు మూడు సెట్‌లను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 20వ తేదిలోపు కార్యాలయ పనివేళల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 05:00 గంటలలోపు అందించాల్సి ఉంటుందన్నారు. రెవెన్యూ మరియు పోలీసు అధికారుల విచారణ అనంతరం అర్హతను బట్టి జిఎస్‌టి, ఫైర్ చలాన్, ఎన్ఓసిలను సమర్పించిన వారికి మాత్రమే

డిజిటల్ విద్య నిర్వహణపై దృష్టి పెట్టండి - డిఈఓ వి.నాగరాజు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంతవ్సరాలలో ప్రభుత్వ బడుల్లో అనగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదివే పేద పిల్లలు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా మానవ వనరులను (పేద విద్యార్థులకు) తయారు చేయడానికి, కార్పోరేట్ స్థాయి విద్య అవకాశాలు అందించాలనే లక్ష్యంతో విద్య వ్యవస్థలో మనబడి నాడునేడు అనే కార్యక్రమం ద్వారా కోట్ల రూపాయలు ఖర్చు చేసి పాఠశాల రూపురేఖలను మార్చడమే కాకుండా ప్రభుత్వ బడులలో కార్పోరేట్ స్థాయి మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందని డిఇఓ వి.నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కూడా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాల ద్వారా బోధన అభ్యసనా ప్రక్రియను మరింత అవగాహన హితంగా మార్చడానికి విద్యలో సాంకేతికతను జోడించి డిజిటల్ విద్యను పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ బడుల్లో ప్రవేశ పెట్టింది. ఇందులో భాగంగా అనంతపురంజిల్లాలో గత విద్యా సంవ త్సరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయు లకు సుమారు 254 70 ట్యాబులను ఇవ్వడం జరిగింది. నాడు-నేడు ఫేస్-1 కింద పూర్తయి నటువంటి 534 పాఠశాలలకు ఒక్కొక్కటి 1,35,000 విలువచేసే 1595 ఇంటరాక్ట్ ప్లాట్ ప్లాసల్స్‌లను, ఒక్కొక్కటి 1,00,000 విలువ చేసే 759 స్మార్ట్ టివిలను సరఫరా చేయడం జరిగింది. జిల్లాలోని అందరు ఉపాధ్యా యులకు వీటిని ఎలా ఉపయోగించాలి అనేదానిపై పూర్తి స్థాయి శిక్షణను ఇంజినీరింగ్ కాలేజీ ఫ్యాకల్టీచే ఇప్పించండం జరిగింది. అంతేకా కుండా నిరంతరం డిజిటల్ విద్య నిర్వహణపనితీరు సమీక్షించడానికి మన జిల్లాలో కూడా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా నోడల్ అధికారిని నియమించి ఎప్పటికప్పుడు పనితీరు నివేదికలు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం సమీక్షిస్తుంది.

బైజూస్ కంటెంట్ ట్యాబ్‌ల నిర్వహణ : .ప్రతి విద్యార్థి ఉపయోగించుకునేటట్లుగా ప్రోత్సహించవలెను. సెలవు దినములలో తమ యొక్క ట్యాబులను సక్రమంగా ప్రతి విద్యార్థి యొక్క ట్యాబ్‌లో మూడు యాప్‌లు వచ్చేటట్లుగా అప్‌డేట్ చేయించ వలెను. సెలవు దినములలో సాంకేతిక సమస్యలు తలెత్తిన ప్పుడు ట్యాబులను సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా సరి చేయించుకొనవలెను. విద్యార్థుల ట్యాబులు ఇంటిలో సక్రమ వినియోగంపై తల్లిదం డ్రులకి అవేర్‌నెస్ కల్పించవలెను. పాఠశాల క్లోజింగ్ రోజు, ఓపెనింగ్ రోజులలో విద్యార్థులు టాబ్‌ల విని యోగాన్ని పరిశలన చేసి, నమోదు చేసి, సమీక్ష చేయవలెను. ట్యా బ్‌ల స్క్రీన్ డామేజ్, పగలగొట్టుకోవడం, దొంగలింప బడటం, ఎస్‌డి కార్డులు పని చేయకపోవడం తదితర వివరాలను ఎప్పట ికప్పుడు ఇవ్వబడిన గూగుల్ ఫారంలో నమోదు చేయవలెను. సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన సాంకేతిక సమస్య ఎదురైనప్పుడు టెక్నోరో వారి హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయడం ద్వారా వాటిని సరి చేయి ంచుకోన వలెను. ప్రతి పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు ట్యాబ్‌లకు సంబంధించినట్లు స్టాక్ రిజిస్ట్రార్లు, ఉపయోగించిన పనితీరు నివేదికలు నిర్వహించవలెను.

డిఈఓ వి.నాగరాజు

ఇంటరాక్ట్ ప్లాట్ ప్యానెల్స్-స్మార్ట్ టివిలు నిర్వహణ : లక్షలు విలువ చేసేటటువంటి ఈ పాఠశాల ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులది, ప్రతి పాఠశాలలో విలువైనటువంటి సామాగ్రిని కాపాడుకోవడానికి తగు భద్రత చర్యలు తీసుకోవలెను. సెలవు దినములలో ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువులకు పవర్ సప్లై ఆఫ్ చేసి, పవర్ సప్లై ప్లగ్ నుంచి వైర్లను వేరుపరచవలెను. ప్రతి పాఠశ్శాలలో విలువైన వస్తువుల వివరాలను నమోదు చేసి ఆ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సచివాలయంలో అందజేసి సెలవు దినములలో పర్యవేక్షణ చేయవలసిందిగా కోరవలెను.

ఏడిసిసి బ్యాంకును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత వెల్లడి

పామిడి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఏడిసిసి బ్యాంకును ఆదర్శంగా తీర్చిదిద్దుతూ మరింత పురోగతి సాధించేలా కృషి చేస్తామని ఆ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత పేర్కొన్నారు. ఏడిసిసి బ్యాంకు పామిడి బ్రాంచ్ రూ.50 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవటాన్ని పురష్కరించుకుని శుక్రవారం బ్యాంకు నందు కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు.

కేక్ కట్ చేస్తున్న ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత

ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖితను సన్మానిస్తున్న దృశ్యం.

అంతకు ముందు డైరెక్టర్ విశ్వ నాథ్‌రెడ్డి, మెప్మా టిఎంసీ చంద్రశేఖర్, సిబ్బంది కలిసి బ్యాంకు పురోగాభివృద్ధికి కృషి చేసిన ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులును ఘణంగా సన్మానించా రు. ఈసందర్భంగా లిఖిత, పామిడి వీరాంజనేయులు మాట్లాడు తూ ఏడిసిసి బ్యాంకు పామిడి బ్రాంచ్ రూ.50 కోట్ల లావాదేవీల మైలు రా యిని చేరుకోవటం శుభపరిణామం అన్నారు. బ్యాంకు లావాదేవీల్లో మెప్మా మహిళా సంఘాల సహకారం అమోఘం అని వారంతా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకుంటూ మరిన్ని రుణాలను పొంది ఆర్థికాభివృద్ధి సాధిం చాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. అనంతరం అక్షరాస్యతపై జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడిన లిఖిత, పామిడి వీరాంజనేయులు అక్షరాస్య తను పెంపొందించుకుంటూ సమాజా భివృద్ధిలో భాగస్వాములు కావాలని మహిళా సంఘాల సభ్యులకు సూచించా రు. ఈకార్యక్ర మంలో బ్యాంకు సిబ్బంది, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘా ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రలందరిని సల్లంగా...చూడుతల్లీ...పెద్దమ్మతల్లీ

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ప్రజలందరినీ సల్లంగా చూడుతల్లీ పెద్దమ్మతల్లీ అంటూ పెద్దఎత్తున భక్తులు బోణాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని నడిబొడ్డున వెలసిన శ్రీ పెద్దమ్మతల్లి 5వ బోనాల వార్షికోత్సవం అత్యంత గణంగ నిర్వహించారు. అమ్మవారి దేవాలయం రంగు రంగుల విద్యుత్ దీపాలు, రకరకాల పుష్పాలతో ప్రత్యేకంగ అలంకరించారు. గ్రామ ప్రజలందరు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోణాలు సమర్పించారు. అమ్మ వారికి భక్తులు ధన, ధాన్య, వస్తూరూపాన కానుకలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీ పెద్దమ్మతలీన

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి
- ఎంపిపి యోగేశ్వరి

శింగనమల, అక్టోబర్ 13 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలు ఆర్థికంగా ఎదగాలని ఎంపిపి యోగేశ్వరి పేర్కొన్నారు. శు క్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి యోగేశ్వరి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ వారు గ్రామీణ స్థాయిలో పశుపోషణ ద్వారా ఆర్థిక పురోగతి కొరకు జాతీయ లైవ్ స్టాక్ నిధులతో 2021, 2022 నుంచి 2026సంవత్సరాల కాల పరిధిలో ఔత్సాహిక రైతులను వ్యాపార సరళిలో ప్రోత్సహించేందుకు శ్రీకారం చుట్టారని ఇందులో భాగంగా గొర్రెలు, మేకల పెంపకం, కోళ్ల పెంపకం, పశుగ్రాస, ధానా తయారీలో శాస్త్రీయ యాజమాన్యా పద్ధతులను పాటించడం ద్వారా గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలను మెరుగు పర్చడం ద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. గరిష్టంగా 50 శాతం సబ్సిడితో గొ ర్రెలు, మేకలు, పందులు, కోళ్లు పెంపకానికి సబ్సిడి లోన్లు, ప్రభుత్వం అంది స్తోందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవా లఅన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి యోగేశ్వరి

హాజరైన ప్రజా ప్రతినిధులు అధికారులు

అనంతరం మట్ల గొంది సర్పంచు రమేష్ మాట్లాడుతూ.. పంచాయితీ నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలా కుమారి, వైస్ ఎంపిపి విజయ, నర్సయ్య, మండల వ్యవసాయ అధి కారి అన్వేష్‌కుమార్, హార్టికల్చర్ అధికారి శైలజా, ఈఓఆర్డి శివరామకృష్ణ, సూపరి ంటెండెంట్ సత్యనారాయణ, గ్రామసర్పంచులు నాగమునెమ్మ, నిదనవాడ సర్పంచు శ్యామలమ్మ, ఎంపిటిసిలు ఉమా, సునితమ్మ, మురార్జీ, అధికా రులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

కట్టకిందపల్లి గ్రామంలో నాణ్యతలేని తారురోడ్డు ఏర్పాటు
నాసిరకం తారురోడ్డు ఎందుకు ఏర్పాటు చేసినట్లు ప్రజలు - రూ.20 లక్షల ప్రభుత్వ సొమ్ము బూడిదలో పోసిన పన్నీరులా మారింది - క్వాలిటీ చెక్కింగ్ చేయకనే తారురోడ్డు మొత్తం గుంతలమయమై పెచ్చులు పెచ్చులుగా పోతున్న రోడ్డు, నాసిరకం తారురోడ్డు వేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

అనంతపురం రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామానికి పోవుటకు నెల రోజులు కిందట రూ.20 లక్షల వ్యయంతో తారురోడ్డును కాంట్రాక్టర్ ఏర్పాటు చేశారు. కాని నాణ్యతలేని తారురోడ్డు ఏర్పాటు చేయడంతో తారురోడ్డు మొత్తం గుంతలమయంగా ఏర్పాడడంతో వాహనదారులు, గ్రామ ప్రజలు నాసింకంగా తారురోడ్డు ఎందుకు వేసినట్లు, రూ.20 లక్షల వ్యయంతో వేసిన తారురోడ్డు అంత నాసిరకంగా మారడంతో ఆ డబ్బు అంత బూడిదలో పోసి న పన్నీరుల మారిందిని గ్రామ ప్రజలు వాపోవడం జరుగుతుంది, వేసిన తారురోడ్డుకు ఇంక క్వాలిటీ చెక్కింగ్ చేయకూండనే తారురోడ్డు అంత గుతలు ఏర్పాడి పెచ్చులు పెచ్చులుగా పైయికి లేవడం జరుగుతుందని ఈ రోడ్డు బలమైన వర్షాలు మూ డు రోజు వరుసగా వస్తే వేసిన తారురోడ్డు ఏమాత్రం ఉండదని కావున నాసిరకం తారురోడ్డు వే సి ప్రభుత్వ సొమ్మును కాజే సిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసు కుని చేసిన పనులకు బిల్లులు చెల్లించరాదని గ్రామ ప్రజలు, వాహనదారులు జిల్లా అధికారులను కోరారు.

గుంతలు ఏర్పాడిన కట్టకిందపల్లి తారురోడ్డు.

ఏసిబి కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేకానందపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి
- ప్రజాస్వామ్య వాదులందరూ ఈ దాడిని ఖండించండి - ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచమల్లు హరినాథ్‌రెడ్డి డిమాండ్

అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

విజయవాడ ఏసిబి కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేకానందపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని, ప్రజాస్వామ్య వాదులందరూ ఈ దాడి ని ఖండించాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచమల్లు హరినాథ్‌రెడ్డి డిమాండ్ చేశా రు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ఫైబర్ నెట్ కుంభకోణం కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పిటి వారెంట్ జారీ చేసేందుకు విజయవాడ ఏసిబి కోర్టు అనుమతించింది, కోర్టులో హాజరు పరచాలని కోర్టు వారు ఆదేశిచడంతో, చంద్రబాబునాయుడు తరపు న్యాయ వాదులు అసహనానికి లోనై, సిఐడి న్యాయవాదిగా ఉన్న స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివేకానందపై దాడికి న్యాయమూర్తి సమక్షంలోనే పాల్పడటాన్ని చూస్తే అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అనే సందేహం కలుగుతుంది. విధి నిర్వహణలో భాగంగా కేసు దర్యాప్తు చేసి, కోర్టుకు ఆధారాలతో చూపిస్తూ చంద్రబాబును అరెస్టు చేసేందుకు పిటి వారెంట్ జారీ చేయమనడం తప్పా.. ఆధారాలు చూపిస్తే దాడులు చేస్తా రా దాడులు, దౌర్జన్యాలకు భయ పడేది లేదు. పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అనేది ఒక వ్యవస్థ, మీరు వ్యవస్థలపై దాడి చేస్తున్నారనేది గమనించండి. దాడి చేసిన వారు ఎంతటి వారైనా వెంటనే కేసు నమోదు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రజాస్వామ్య వాదులంతా ఈ దాడిని ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

రాచమల్లు హరినాథ్‌రెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో కీలక పాత్రంతా ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లుదే

అనంతపురం రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ .జగన్‌మోహన్‌రెడ్డి తీసుకవచ్చి జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్యాంపులో రూరల్ మండలంలోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తు క్యాంపుకు వచ్చే ప్రజలకు బిపి, షుగరు టెస్టింగ్‌లు చేస్తు బిజీ బిజీగా విధులు నిర్వహించడంతో క్యాంపులో మిగతా కార్యక్రమాలు త్వరగా ముందుకు సాగుతున్నాయని క్యాంపుకు వచ్చే ప్రజలు తెలియజేశారు. శుక్రవారం అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో వివిధ గ్రామాలకు చెందిన ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొని వారికి కేటాయించి విధులను నిర్వహిస్తు బిజీ బిజీగా ఉండడం జరిగింది.

ఆరోగ్య సురక్షలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు

రాచపాళెం సాహిత్య సభ నేడు

అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 14వ తేది శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్ట్స్ కళాశాల డ్వామా హాల్‌లో రా చపాళెం రచించిన రెండు పుస్త కాలను ప్రముఖులు ఆవిష్కరించనున్నారు. అలాగే ఆయన సాహిత్య జీవతంపై ఇతరులు రాసిన ప్రత్యేక సంచిక విమర్శ పున్నవ రంపుస్తకావిష్క రణ సభ ఉంటుంది. మధ్యాహ్నాంజరిగే సాహితీ సభకు ముఖ్య అతిథిగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి హాజరవుతారు. ప్రముఖ సాహితీ వేత్తలు డా.జూలూరు గౌరీశంకర్, ప్రొ.కొలకలూరి మధుజ్యోతి, బండి నారాయణస్వామి, డా.శాంతినారాయణ, అట్టాడ అప్పలనాయుడు తదితరు లు హాజరవుతారు. జిల్లాలోని సాహితీ వేత్తలు, రాచపాళెం మిత్రులు ఈ సభలకు హాజరు కావాలని కడ్టార్ నానీల నాగేంద్ర ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

రాచపాళెం

యాంత్రికరణ పరికరాలను సబ్సిడీ పై సరఫరా చేయండి..జడ్పిటీసీ

బుక్కరాయసముద్రం అక్టోబర్ 13 ప్రభాతవార్త

యాంత్రికరణ పరికరాలను సబ్సిడీ పై సరఫరాచేయాలని జడ్పిటీసీ నీలం భాస్కర్, వైసిపి మండల ఇన్‌చార్జి ఆలూరు రమణరెడ్డి అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు పెద్దకొండయ్య అధ్యక్ష తన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ప్రస్తుతం పరిస్థితుల్లో పశుసంపద తగ్గినందువలన కూలీల కొరత ఉన్నందున యాంత్రి కరన దిశగా రైతులు అడుగుతున్నారని ప్రస్తుతం గ్రూపుల వారీగా రైతుభంోసా కేంద్రాలలో సబ్సిడి పై సరఫరా చేస్తామన్నారు.

వాటితోపాటు వ్యక్తిగతం గా కూడ సబ్సిడీ పై మినీ ట్రాక్టర్‌లు టార్పాలిన్‌లు 50% సబ్సిడీతో స్ప్రేయ ర్‌లు పంపిణీ చేసేటట్టు ప్రతిపాదనలు పంపాలని కోరారు. అనంతరం ఎడిఎ రవి మాట్లడుతు పప్పుశనగను 4 గ్రామాల్లో పంపిణీ చేస్తామన్నారు. గతంలో గరిష్టంగా ఒక క్వింటల్ మాత్రమే సరఫరా చేసేవా రమణి ఇపుడు గరిష్టంగా 5 ఎకరాలు ఉన్న రైతులకు 2 క్వింటాల్లకు ప్రతిపాదనలు ఉన్నత అదికారులకు పంపుతా మన్నారు. పశువర్ధక శాఖ ఎడి రత్న కుమార్ మాట్లడుతు పశువులలో ముద్ద వ్యాధి నివారణకు టీకాలు వేసుకోవాలన్నారు. గడ్డి విత్తనాలు 75% సబ్సిడితో సరఫరాచేస్తామన్నారు. మై క్రో ఇరిగషన్ అదికారి మాట్లడుతు మండలానికి 600 డ్రిఫ్ యూని ట్‌లు వచ్చాయన్నారు. ఇప్పటికి 220 మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్ర మంలో జెసిఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, వైస్ఎంపీపీ2 సాకే లక్ష్మినా రాయణ. దయ్యాలకు ంటపల్లి ఎంపిటిసి శివారెడ్డి, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, కొండారెడ్డి, రమాకాంతు తదితిరులు పాల్గొన్నారు.

మాట్లడుతున్న జడ్పిటీసీ నీలం భాస్కర్

మత్స్యకారుల అభివృద్ధికి వైకాపా కృషి
- సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, అక్టోబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువులో సీఎం ఎంఎస్‌వై పథకం కింద 40 శాతం రాయితీతో 2,75,000 చేప పిల్లలు చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మ త్స్యకారుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అనేక చర్యలు తీసుకున్నారని అందులో భాగంగానే రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శింగనమల చెరువును పూర్తిగా నీటితో నింపారని, గత నాలుగున్నర సంవత్సరాల నుంచి చెరువులో నీటిని నిల్వ ఉంచుతూ మత్స్యకారుల అభివృద్ధి కొరకు చర్యలు తీసుకుం టున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా వారి కొరకు సబ్సిడిపై వలలు, బోట్లు, వాహనాలు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, కావున రానున్న సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మా వతికి మత్స్యకారులందరూ అండగానిలవాల నికోరారు. ఈ కార్యక్రమంలో బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ రమణ, ఎంపిపి యోగేశ్వరి, ఎఫ్‌డిఓ పక్కీరప్ప, ఎంపిడిఓ నిర్మలా కుమారి, వైస్ ఎంపిపి విజయ, నరసింహులు, సింగనమల గ్రామ సర్పంచు నాగము నెమ్మ, వైస్ సర్పంచు లక్ష్మి నారాయణరెడ్డి, విఆర్ఓ తాతయ్య, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, మత్స్య సంఘం అధ్యక్షులు వెంకట నారాయణ, కార్యదర్శి పాపారా యుడు, మత్స్యకారులు పాల్గొన్నారు.

చెరువులో సబ్సిడి చేపలను వదులుతున్న దృశ్యం

మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

ప్రసంగిస్తున్న బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ రమణ

ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్రలో పాల్గొన్న డేగల

టిడిపి అగ్రనేతలతో డేగల కృష్ణమూర్తి

సైకిల్ యాత్రలో డేగల కృష్ణమూర్తి

శింగనమల, అక్టోబర్ 13 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం నుంచి మంగళగిరి, డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు చేపట్టిన సైకిల్ యాత్రలో టిడిపి అగ్రనేతలు కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి సునీత, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిలతో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగలకృష్ణమూర్తి, పర్వతనేని శ్రీధర్‌బాబు, మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తలారి ఆదినారాయణ, గాండ్ల విశాలాక్షి, ఆవుల కృష్ణయ్య, మారుతినాయుడు, మాసుల్ చంద్రమోహన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజును డేగల కృష్ణమూర్తి గజమాలతో సైకిల్ యాత్రకు స్వాగతం పలికారు. వీరితోపాటు టిఎన్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర, నరేంద్రయాదవ్, చెంద్రాయుడు, రాఘవ నాయుడు, కోయగూర పెద్దన్న ముంతా వెంకటేష్, బండి వెంకటనారా యణ, దాల్ వీరనారాయణ, ఎరిస్వామి, రాజు, నారాయణాస్వామి, రవీంద్ర నాథ్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తుల పంపిణీ

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

కాపు సంక్షేమ సేన రాష్ట్ర నాయకులు పత్తి చంద్రశేఖర్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషం తెలిసిందే. అందులో భాగంగా శు క్రవారం వారి తాత కామ్రేడ్ పత్తి సిద్దన్న, రాష్ట్రపతి అవార్డు గ్రహీత శేఖర్ ఓబులేసు జ్ఞాపకా ర్థంగా పత్తి చంద్రశేఖర్ కాట్నో కాలవలోని ఆశ్రమ అనాథ ఆశ్రమంలో 60 మంది అనాథ వృద్ధులకు దుస్తులు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆశ్రమానికి భవిష్యత్తులో తమ వంతు చేయూతనందిస్తామని పత్తి చంద్రశేఖర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తి సరోజమ్మ, పత్తి హేమవతి, సునీత, ఆశ్రమ నిర్వహకులు పాల్గొన్నారు.

దుస్తులను అందజేస్తున్న దృశ్యం

శ్రీ చైతన్య పాఠశాల ఏటిపి టెన్ బ్రాంచ్‌లో ఘనంగా దసరా పండుగ ఉత్సవాలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

స్థానిక రుద్రంపేట బైపాస్‌లోని శ్రీ చైతన్య స్కూల్ ఏటిపి టెన్‌బ్రాంచ్‌లో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతపురం, సత్యసాయి జిల్లాల ఏజీఎం సుబ్బారెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి హారతులు ఇచ్చి విద్యార్థిని విద్యార్థులకు దసరా పండుగ యొక్క విశిష్టతను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ.. దేవీ నవరాత్రుల గురించి తెలియజేస్తూ పండుగలు ఎలా జరుపుకోవాలో దసరా పండుగ ఎలా వచ్చిందో విద్యార్థుల విద్యార్థులకు తెలియజేస్తూ పండుగలు వల్ల ప్రతి ఇంటి లోనూ బంధువులతో ఇంటి వాతావరణం కలకలలాడుతూ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ విజయకృష్ణ, ప్రైమరీ ఇన్‌చార్జ్ సరిత, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ అమ రావతి, డ్రాయింగ్ మాస్టర్ మధుకర్, డాన్స్ మాస్టర్ విష్ణు, పీఈటీ శివప్రసాద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యాలు

ఘనంగా దసరా పండుగ సంబరాలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

నగరంలోని శ్రీ చైతన్య పాఠశాల పామురాయి శాఖలో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా ఏజిఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయినారు. పిల్లలు సీతారామ లక్ష్మ ణుడు, రావణాసురుడు వేషాలతో పిల్లలు సుబ్బా రెడ్డికి స్వాగతం పలికారు. ఈ వేడుకలను సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వల నత

అందరికీ సాయం చేయాలనే పెద్ద గుణం వ్యక్తి మన ముఖ్యమంత్రి జగనన్న

- స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారు
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

జగనన్న సురక్ష కార్యక్రమంలోని దృశ్యాలు

అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముక్యమంత్రిగా ఉన్నంత కాలమూ ప్రజలకు కష్టాల కన్నీళ్లు లేకుండా చూస్తారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలంలో జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం ద్వారా మండల వైద్యాధికారులతోపాటు ప్రత్యేక వైద్య నిపుణులు ప్రతి గ్రామానికి వెళ్లి శిబిరాలు ఏర్పాటు చేసిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహి స్తారు. తగిన మందులు, మాత్రలు అందజేస్తారు. అవసరమైన వారికి మెరు గైన చికిత్స కోసం సిఫార్సు చేస్తారు. ప్రతి నెలా సచివాల యానికి వచ్చి వైద్యులు పరీక్షలు చేస్తారు. ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెలా ఏదో ఒక పథకం ద్వారా పేదల ఖాతాల్లో డబ్బులు జమా చేస్తున్నారు అని ఎమ్మెల్యే తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో 370 కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నారు అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆరోపణ చేశారు. ఈ కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబును జైలుకు పంపా రు. దీనిపై పరిటాల సునీత రాద్దాంతం చేస్తోంది ఎమ్మెల్యే విమర్శించారు. ఆమె భర్తజైల్లో ఉన్నప్పుడు ఏ రోజు ధర్నా చేయలేదు. చంద్రబాబును అరెస్టు చేస్తే బెయిల్‌కు అప్పీలు చేసుకుని బయటకు రావచ్చు. అంతేకాని మహానటి పరిటాలసునీత బాగా నటిస్తోంది అని ఆయన ధ్వజమెత్తారు.

చురుకైన నాయకుడిని కోల్పోయాం

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాలసునీత

మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న పరిటాల సునీత

రామగిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని పోలేపల్లి పంచాయితీలో టీడీపీకి చురుకైన నాయకుడిని కోల్పోయామని మాజీ మంత్రి పరిటాల సునీత ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పోలేపల్లి గ్రామానికి చెందిన టిడిపి యూనిట్ ఇన్‌చార్జ్ వెంకట రాముడు (47) గుండెపోటుతో మృతి చెందాడు. ధర్మవరానికి పనిమీద వెళ్ల గా అక్కడ చాతిలో నొప్పి రావడంతో వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లా రు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారు. ఈ విషయం తెలు సుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత ఆయన గ్రామానికి వెళ్లి మృతుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనం తరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరిటాల సునీత మాట్లాడుతూ.. పార్టీలో అందరినీ కలుపుకుని పోయే వాడని, సౌమ్యుడని అకస్మాత్తుగా మృతి చెంద డాన్ని ఆవేదనకు గురి చేసిందన్నారు. ఆమె వెంట టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్.నారాయణ చౌదరి, సత్య సాయి జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు రంగయ్య, నాయకులు రామ్మూర్తి నాయుడు, పరంధామయాదవ్, మండల కన్వీనర్ సుధాకర్, నాయకులు చంద్ర ప్ప, ప్రభాకర్, తిమ్మయ్య, శ్రీరాములు తదితరులు ఉన్నారు. ఆయన మృతదేహంపై టీడీపీ జెండాకప్పి నాయకులు, కార్యకర్తలు, నివాళులు అర్పించారు.

ఇకపై గ్రామ పంచాయతీల్లో నగదు రహిత లావాదేవీలు..!

- ప్రతి పంచాయతీలకు క్యూఆర్ కోడ్‌లు, పీఓఎస్ మిషన్లు సరఫరా - పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ వేగవంతానికి చర్యలు - ఉరవకొండ పంచాయతీ కార్యాలయం తనిఖీలో డీపీఓ ఎల్.ప్రభాకర్‌రావు
- 15న గ్లోబల్ హ్యాండ్ వాష్ డే, 16న బాల్య వివాహాల నిర్మూలనకు కార్యక్రమాలు

పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్‌కు సూచనలిస్తున్న డీపీఓ

ఉరవకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ఇకపై నగదు రహిత లావాదేవీలు (క్యాష్ లెస్ ట్రాన్‌సెక్షన్స్) జరుగుతాయని జిల్లా పంచాయతీ అధికారి ఎల్.ప్రభాకర్‌రావు తెలిపారు. శుక్రవారం మధ్యాన్నం ఆయన ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీపీఓ తనను కలిసిన విలేఖరులతో మాట్లాడారు. నగదు రహిత లావాదేవీల కోసం 3వేల లోపు జనాభా కల్గిన చిన్న పంచాయతీలకు క్యూఆర్ కోడ్‌లు, మిగిలిన అన్ని పంచాయతీలకు పీఓఎస్ మిషన్లను అందించడం జరిగిందన్నారు. ప్రతి పంచాయతీలోనూ ఇంటిపన్ను మోదలు ఇతరత్రా పన్నుల వసూళ్ల, సర్టిఫికేట్ల జారీ, అనుమతులు తదితరాలతోపాటు పంచాయతీ నుండి చెల్లింపులు సైతం నగదు రహితంగా కొనసాగుతాయన్నారు. ప్రజలు చెల్లించే ప్రతి పైసాకు రిసిప్టులు అందించడం జరుగుతుందని ఇకపై ఎవరికీ నగదు చెల్లించవద్దని ఆయన సూచించారు. ఉరవకొండలో శిథిలమైన పంచాయతీ క్వార్టర్స్ తొలగించి అక్కడ కూరగాయలు, చికెన్, మటన్ మార్కెట్ల ఏర్పాటు ప్రతిపాదన ఏమైందని విలేఖరులు అడగ్గా డీపీఓ మాట్లాడుతూ తాము అనుమతులు ఇచ్చామని శిథిల భవనాల తొలగింపునకు అంచనాలు రూపొందించాలని పంచాయతీరాజ్ అధికారులను కోరడం జరిగిందని రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. మోబైల్ నెట్‌వర్క్‌లు తమ నెట్‌వర్క్‌ల విస్తరణలో భాగంగా పట్టణంలో కేబుల్ పనులు నిర్వహణకు వేసిన అంచనాలనే పంచాయతీ ఆమోదిస్తోందని దీనివల్ల పంచాయతీ ఆదాయానికి గండి పడుతోందని పనులు పూర్తి అయిన తరువాత కొలతలు వేయించి పన్ను వసూళ్లు చేస్తే పంచాయతీకు ఆదాయం పెరుగు తుందని విలేఖరులు చెప్పగా ఈ విషయమై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో ఇష్టారాజ్యంగా కుళాయి కనెక్షన్లు ఇవ్వడం, ఇతరత్రా అవసరాలకు సిమెంటు, బీటీ, మట్టి రోడ్లను తవ్వడం ద్వారా ప్రధాన రోడ్లన్నీ గుంతల మయమయ్యాయని వాటిని పూడ్చడానికి పంచాయతీ ప్రజల నుండి రోడ్ కట్టింగ్ పన్ను వసూళు చేస్తు న్నా పూడ్చిపేత చర్యలు చేపట్టడంలేదని విలేఖరులు డీపీఓ దృష్టికి తీసుకు రాగా ఒక స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాటిని పూడ్చి వేయాలని కార్య దర్శికు సూచించారు. పంచాయతీలో లక్షలాది రూపాయల నిధుల దుర్వినియోగంపై విచారణ ఈఓఆర్‌డీ ఆధ్వర్య ంలో నెలరోజుల క్రితం తూ తూ మంత్రంగా ప్రారంభ మై నా నేటికీ పూర్తి కావడం లేదని విలేఖరులు ప్రశ్నించగా పకడ్బందీగా, పారదర్శకంగా విచారణ జరిగేలా తగిన చర్యలు తీసు కుంటా మన్నారు. ఈనెల 15న గ్లోబల్ హ్యాండ్‌వాష్ డేను నిర్వహించి చేతులు శుభ్రంగా ఉంచే కోవడంవల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం జరుగు తుందన్నారు. అదేవి ధంగా 16న బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన ర్యాలీలు, ప్రదర్శన, మానవహారాలు, ప్రతిజ్ఞ నిర్వహిస్తామని డీపీఓ తెలిపారు. అంతకు ముందు ఆయన వజ్రకరూరు మండలంలోని జరుట్ల రాంపురంలో రోడ్డు ఆక్రమణ వివాదంను పరిష్కరించడంలో భాగంగా సర్వే అసిస్టె ంట్ డైరెక్టర్ రూప్లా నాయక్‌తో కలిసి క్షేత్ర పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఉన్నారు.

ప్రతిపల్లెకు రోడ్డు సౌకర్యం - ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రతి పల్లెకు రోడ్డు సౌకర్యం కల్పిసుత్నఆ్నమని ఎమ్మెల్యే డా.పివిసిద్దారెడ్డి తెలిపారు. 42 లక్షలతో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్‌రోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు కదిరి బ్రాహ్మణపల్లి నుంచి వీరచిన్నయ్యపల్లి వరకు 42 లక్షలతో సిమెంట్ రోడ్డునిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్ ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు బయటకు వచ్చే వరకు పోరాటం ఆగదు

- బాబు కోసం మేము సైతం కార్యక్రమంలో బికె.పార్థసారథి

బికె.పార్థసారథి పూలమాల వేస్తున్న సర్పంచు నాగరాజు తేదేపా కార్యకర్తలు

గ్రామ మహిళలతో పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ బికె.సాయికళ్యాణ్

ఎం.కొత్తపల్లి గ్రామస్తులతో బికె. పార్థసారథి తేదేపా నాయకులు

రొద్దం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును వైసీపీ ప్రభుత్వం కక్ష పూరిత అక్రమ అరెస్టుకు నిరసిస్తూ మండల పరిధిలోని ఎం.కొత్తపల్లి గౌరాజ పల్లి గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ చంద్రబాబు బయటకు వచ్చేంత వరకు ఈ పోరాటం ఆగదని సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థ సారథి పేర్కొన్నారు. బాబుకోసం మేము సైతం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బికె.పార్థసారథి తేదేపా నాయకులకు సర్పంచు నాగ రాజు, మాజీ సర్పంచు నారాయణ ఆధ్వర్యంలోగ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు.

అనంతరం గ్రామల్లో వీధివీధి కలియ తిరుగుతూ ప్రతి ఇంటికీ కరపత్రాలను అందజేస్తూ వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలు, అన్యాయాలు అవినీతి గురించి ప్రజలకు తెలియజేశారు. బికె.పార్థసారథి మాట్లాడుతూ.. చంద్రబాబు వయస్సును కూడా చూడకుండా సాక్షాలు లేకపోయినా అక్రమంగా నిర్బంధించారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు.

ప్రాథమికంగా పరిశీలిస్తే నిజా నిజాలు తెలుస్తాయని ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు అసహ్యించు కునే విధంగా వైసీపీ ప్రభుత్వం నడుచుకుంటుందన్నారు. ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండి పడ్డారు.

ప్రజల నుంచి స్పందన లభిస్తోందని చంద్రబాబు అక్రమ అరెస్టు చేశారని, రాష్ట్ర ప్రజలు వచారం వ్యక్తం చేస్తున్నారని జగన్ మో హన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని అందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్ప డుతున్నాడని వైసీపీ మంత్రులు కూడా ఇంటి దగ్గర మాట్లాడు తున్నారని నాని వంటి అంబటి రాంబాబులను హెచ్చరించడం జరిగిందన్నారు. ఇలాంటి చెత్త నాయకులు ఉన్నంత కాలం రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉంటారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబ్బ రత్నమ్మ, నియోజకవర్గ కమిటీల అధ్యక్షులు ఇ.చిన్నప్పయ్య, బికె.సాయి కళ్యాణ్, ఈసీ హరీష్, మురళీ, పుల్లప్పచౌదరి, ఇమామ్, వెంక టేష్, సుబ్బా రాయుడు, రుద్ర, వెంకీ, సురేష్, మంజు, మహిళలు, కార్య కర్తలు, గ్రామస్తులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెంచిన న్యాయవాదుల సంక్షేమ స్టాంప్‌ను రద్దు చేసి కక్షిదారులకు భారం తగ్గించండి

అంబేద్కర్ విగ్రహం ఏర్పాట్లను పరిశీలించిన ఆలూరు సాంబశివారెడ్డి

విగ్రహం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం అక్టోబర్ 13 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు నవంబర్ 26న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేతులమీదుగ పాఠశాల నందు అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయాలని నిర్ణయించడం జరిగింది.పాఠశాల ఆవరణంలో విగ్ర హ పనులను పరిశీలించి రాష్ట్ర ఎడ్యుకేషన్ సీఈ వో ఆలూరి సాంబశివారెడ్డి. వీలైనంత త్వరగా పనులను పూర్తి కావాలని సంబందిత ఇదికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జడ్పిటీసీ నీలం భాస్కర్,వైసిపి నాయకులు సాకే లక్ష్మి నారాయణ,గంగరాజు,పాలు గుండప్ప, పాఠశాల సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

రైల్వే లెవల్ క్రాసింగ్ భూసేకరణపై సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

జిల్లాలో వివిధ రైల్వే ప్రాజెక్టుల లెవల్ క్రాసింగ్‌లకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టర్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో వివిధ రైల్వే ప్రాజెక్టుల లెవల్ క్రాసింగ్‌లకు సంబంధించి భూసేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్టుల లెవల్ క్రాసింగ్‌లకు సంబంధించి సమయపాలన నిర్దేశించుకుని సర్వే భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, అనంతరం భూమిని అప్పగించాలన్నారు. రైల్వే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారని, అత్యంత ప్రాముఖ్యత ఇచ్చి ఆయా ప్రాజెక్టుల లెవల్ క్రాసింగ్ పనులు వేగంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాల న్నారు. రైల్వే ప్రాజెక్ట్‌ల వద్ద లెవల్ క్రాసింగ్‌లకు మంజూరు అయిన వాటికి సంబంధించి పోల్ షిఫ్టింగ్ పనులు ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లాలో 17 రకాల రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిపాదనలు రావడం జరిగిందని అందులో ధర్మవరం - పాకాల సెక్షన్ పరిధిలోని గొల్లపల్లి వద్ద, గుత్తి - ధర్మవర ం సెక్షన్ పరిధిలోని ప్రసన్నాయ పల్లి, పామిడి వద్ద రెండు చొప్పున, సోమనదొడ్డి, తాటి చెర్ల, గార్లదిన్నె, కందకూరు. గజరాంపల్లి, రాము రాజులపల్లి, కల్లూరు - గుంత కల్లు సెక్షన్ పరిధిలో గుంతకల్లు వద్ద, రేణిగుంట - గుత్తి సెక్షన్ పరిధిలోని గన్నెవా రిపల్లి, రాయలచెరువు వద్ద రెండు, గుత్తి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం, రేణిగుంట - గుత్తి సెక్షన్ పరిధిలోని తాడిపత్రి ఆటోనగర్ వద్ద రైలు అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాద నలు చేయడం జరిగిందన్నారు. ఆయా ప్రాం తాల్లో భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు. మాంజూరు, సర్వే, పెగ్ మార్కింగ్ ప్రక్రియ లు ఆలస్యం చేయకుండా పూర్తి చేయాల న్నారు. ప్రతిపాదించిన చోట రైల్వే గేట్లను మూసివేసేందుకు, బ్రిడ్జిల నిర్మా ణం ఆలస్యం కాకుండా చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రైల్వేశాఖకు అన్ని శాఖల అధికారులు సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అనంతపురం, గుంతకల్లు ఆర్డీఒలు మధుసూదన్, రవీంద్ర, రైల్వేశాఖ డిఇ రమణరావు, పంచాయతీరాజ్ ఎస్ఇ భాగ్యరాజ్, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఇ కరుణాకర్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ బాలాజీ, డిప్యూటి తహశీల్దార్ సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నేలతల్లికి వందనం ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్

పిటిపి3: మేరి మిట్టి..మేరాదేశ్ కళశాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

పుట్టపర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించేందుకై ప్రధాన మంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో మేరీమట్టి...మేరా దేశ్ (నామట్టి...నాదేశం) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థినీ విద్యార్థులు, అధికారులతో పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు పుట్టపర్తి గోకులం ముఖద్వారం నుండి విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ పతాకం చేతబూని, దేశనాయకుల చిత్రపటాలతో దేశభక్తి నినాదంతో కళశాల ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత నేలతల్లికి వందనం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షకోసం ప్రాణాలర్పించిన అమరుల స్మారకార్థం దేశంలోని లక్షలాది గ్రామీణ ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శాసనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశ నలుమూలల నుండి కళశాలలో మట్టిని సేకరించి ఢిల్లీకి పంపడం జరుగుతుందని, జాతీయ, రాష్ట్ర, పట్టణ, సంస్థల స్థాయి వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పుట్టపర్తిలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు కలెక్టర్ తెలియజేశారు. దేశభక్తిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈకార్యక్రమంచేపట్టిదని, దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుండి మట్టి మొక్కలను సేకరించి ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక స్థూపం ప్రక్కన అమృత వాటిక పేరుతో ప్రత్యేకంగా సేకరించిన మట్టితో నిర్మిస్తున్న స్థూపం వద్ద అమరవీరుల గౌరవార్థం మేరీ మిట్టీ..మేరాదేశ్ కార్యక్రమం ము గింపు ద్వారా ఘన నివాళులర్పించడం జరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి మాట్లాడుతూ, గత నెల 15 నుం డి జిల్లా వ్యాప్తంగా అన్ని మండ లాల్లోని ఆయా పాఠశాలల నుండి ప్రతి విద్యార్థి సేకరించిన మట్టిని సంబంధిత మండల వి ద్యాధికారి ద్వారా నేడు జిల్లా కేంద్రానికి తీసుకువచ్చి గౌరవ జిల్లా కలెక్టర్‌కు అప్పగిం చడం జరుగుతందన్నారు. తద్వారా దేశ రాజధాని ఢిల్లీకి ఈ నెల చివరిలోగా రాష్ట్ర వ్యాప్తంగా మట్టికళశాలు చేరుకుం టాయని తెలియజేశారు. జాతీయ గేయాలపనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో పుటపటర్తి ఎంఇఓలు ఖాదర్‌వలి, ప్రసాద్, సమగ్రశిక్ష సిఎంఓ అబ్దుల్ మాలిక్, ఎఎంఓ మహేంద్ర రెడ్డి ఆనంద్‌బాబు, ఆయా ఎంఇఓలు తదితరలు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రాణానికి ముప్పు ఉంది

- చంద్రబాబుకు ఏదైనా జరిగితే ముఖ్యమంత్రి జగన్‌దే బాధ్యత
- జిల్లా అధికారప్రతినిధి సరిపూటి రమణ

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, చంద్రబాబు ఆరోగ్యంపై కేంద్రం జోక్యం చేసుకోవాలని, చంద్రబాబుకు అత్యవసర వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికే చంద్రబాబు 5 కిలోల బరువు తగ్గారని, మరింత బరువు తగ్గితే ప్రాణానికి ముప్పు వుందని నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ 34 రోజుల పాటు అక్రమంగా బంధించి రాజమహేంద్రవరం కేంద్ర కర్మాగారంలో చంద్రబాబునాయుడుకు ఏమైనా జరిగితే అది జగన్‌మో హన్‌రెడ్డిదే బాధ్యతని వెంటనే మెరుగైన వైద్యం అందించాలని టిడిపి జిల్లా అధికారప్రతినిధి సరిపూటి రమణ పేర్కొన్నారు. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని ఈ విధంగా హింసించడం చాలా దుర్మార్గమని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మరళి, నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, జిల్లా అధికారప్రతినిధి నారాయణస్వా మియాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు గోపాల్‌గౌడ్, ముక్తియర్, గుర్రం నాగభూష ణం, హాన్నూ ర్, పోతుల లక్ష్మినరసింహులు, సుధాకర్‌యాదవ్, బంగి నాగరాంబాబు, బొమ్మినేని శివ, మహిళా నగర అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, రాష్ట్ర మహిళా అధికారప్రతినిధి తేజస్విణి, హసీనా, వసుంధర, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, జానకి, కృష్ణవేణి, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే లేని నికృష్ట సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

- సామర్లకోటలో సిఎం జగన్ వ్యాఖ్యలపై జనసేన మహిళా కార్యకర్తలు ఆగ్రహం

మాట్లాడుతున్న జనసేన మహిళా నాయకులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త

దేశంలోనే అత్యంత నికృష్ట సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అనంతపురం జిల్లా జనసేన మహిళా విభాగం జిల్లా కార్యదర్శి జయమ్మ, వీరమహిళలు దాసరి సరిత, అనసూయలు అన్నారు. సామర్లకోటలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌పై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆదేశాల మేరకు జనసేన జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నందుకు మహిళలుగా సిగ్గుపడుతున్నామన్నారు. అయినా నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన జనసేన అధ్యక్షుల పవన్‌కళ్యాణ్ వ్యక్తిగత విషయాలపై సిగ్గు శరం లేని ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యల వల్ల తాము మాట్లాడాల్సి వస్తోందన్నారు. పవన్‌కళ్యాణ్ జీవితం తెరిచిన పుస్తకం ఆయన గుర్తించి రాష్ట్ర ప్రజలందరికి బాగా తెలుసని అయినా పదేపదే ఇతరుల వివాహాల గురించి ముఖ్యమంత్రి మాట్లాడు న్నారంటే దేశంలో లేని నికృష్ట ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతా రన్నారు. ఇక మీకు మిగిలింది ఐదు నెలల గడువు వుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ సమస్యపై పవన్‌కళ్యాణ్ మాట్లాడినా వెంటనే వైసిపి పార్టీ వారు పవన్‌కళ్యాణ్ మూడు పెళ్లిళ్లు చేసుకున్నారు అనే పాత పాట తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం మాట్లాడిన సందర్భాలు లేవని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు ఆం ధ్రప్రదేశ్‌లోనే లేకుండా మిమ్ములను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని వీరమహిళ లు స్పష్టం చేశారు.

సిఎం జగన్‌రెడ్డి పుట్టపర్తి పర్యటనను అడ్డుకుంటాం : ప్రతిపక్షనేత పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత జీవితాన్ని విమర్శిస్తూ మహిళలను అవమానించేలా బహిరం గసభల్లో మాట్లాడుతున్న జగన్‌రెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లా పుట్టపర్తి పర్యటనను ఖచ్చితం గా అడ్డుకుం టామని జనసేన మహిళా నాయకురాలు శశిరేఖ స్పష్టం చేశారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ సిగ్గు శరం లేకుండా బహిరంగసభల్లో ఒక ముఖ్యవ ంత్రి హోదాలో వున్న టువంటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షనేత పవన్‌క ళ్యాణ్‌ని ఎదుర్కొనే దమ్ము లేక ఆయన వ్యక్తిగత జీవితాన్ని విమర్శిస్తు న్నారన్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే తాటతీస్తామని ఆమె ఘాటుగా హెచ్చరించారు.

పేదల వద్దకే ప్రభుత్వ వైద్యం

జగనన్న ఆరోగ్య సురక్ష కరపత్రికలను అందజేస్తున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

పేదల వద్దకే ప్రభుత్వ వైద్య సేవలు తీసుకొస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి తెలిపారు. శుక్రవారం రూరల్ మండల ప